PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 109 | 31 శుక్రవారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# కష్టపడటం యువత బాధ్యత



## ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్: మంత్రి నారా లోకేష్

## పరిశ్రమలు తేవడం మా బాధ్యత.. కష్టపడటం యువత బాధ్యత

## టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ప్రాధాన్యతగా మారిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ వంటి ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ, వారీ వంటి ప్రముఖ భారతీయ దిగ్గజ సంస్థల తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరచేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయిరాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయత వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

## ఉత్తర తెలంగాణ జిల్లాల్లో

# భారీ వర్షాలు...

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత

హైదరాబాద్,జూలై30(ప్రజా సీమ)

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ...మిగతా 2 లో...



# చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు

- చైనా తీరుపై ట్రంప్ అసహనం



వాషింగ్టన్,జూలై30(ప్రజా సీమ)

అమెరికా విమానాలు, హెలికాప్టర్లకు తలనొప్పిగా మారిన కొన్ని ఆయుధాలను చైనా నుంచి ఇరాన్ కు సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. వీటి˙ంస్థ సంచలన కథనం ప్రచురించింది. దీంతో అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. పాక్ పేరు ఎత్తకుండా చైనాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చైనా ఆయుధాల సరఫరా విషయం తెలుసుకొని తాను నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు.

## ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

- అనుకూలమైన విధానాల అమలుపై దృష్టి
- ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంజయ్ జాజు

హైదరాబాద్,జూలై30(ప్రజా సీమ)

రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో గురువారం సి.ఎస్. అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ...మిగతా 2 లో...

# టిడిపి ఎల్లప్పుడూ బడుగుల పార్టీనే





దళితులకు అండగా ఎల్లప్పుడూ ఉంటాం,, పోలీసులు లా అండ్ ఆర్డర్ చూసుకుంటే చాలు,, అనవసర విషయాల్లో జోక్యం వద్దు,, యల్లంరాజు చెరువు అందరిదీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే ప్రతి ఒక్కరు నడుచుకోవాలి,, టెండర్ అయిపోయిన పెత్తనం చేస్తామంటే ఊరుకోం,, తెలుగుదేశం నాయకులు దళితులను వేధిస్తారు అనేది నిజం కాదు,,

ఏపీ బ్యూరో (ప్రజా సీమ)

తెలుగుదేశం అయితే దళితులను వేధించరు, ఒకవేళ అలా వేధించారు అంటే వారు తెలుగుదేశం పార్టీ కాదని, తెలుగుదేశం పార్టీ ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని రాష్ట్ర సాంస్కృతిక విభాగం టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. గురువారం రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం యల్లంరాజు చెరువు వద్ద ఇటీవల ఆందోళన చేస్తున్న దళితులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా దళితులు అనేక విషయాలను, తమపై జరుగుతున్న అన్యాయాలను, తమకు వస్తున్న వేధింపులను, బెదిరింపులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు విషయం తెలియజేసి అందరి ముందరే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరు బడుగు బలహీన వర్గాల జోలికి వెళ్లరని, వారి పొట్ట కొట్టే ఉద్దేశం లేదని దయ ఉంచి తెలుగుదేశం నాయకులు ఇలాంటి పనులు చేస్తున్నారని ఎవరు అనవద్దని, యల్లం రాజు చెరువుకు సంబంధించి గతంలో వేసిన టెండర్లు ముగిసిన చెరువులో దళిత బలహీన వర్గాలు చేపలు పట్టడం కుదరదని కొందరు దళారులు బెదిరిస్తున్నారని వార్తలు రావడం బాధాకరమని, ఈ చెరువుపై అందరికీ హక్కు ఉందని, ముఖ్యంగా దళిత బలహీన వర్గాలకు అన్ని విషయాలలోనూ హక్కు కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని, కొందరు చేస్తున్న అతిచర్య వల్ల 15 ఏళ్ల అధికారంలో ఉన్న ఏమి పని చేయని వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేత కూడా నీతులు చెప్పించుకోవాల్సి వస్తుందని, మరి అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి సమస్యలకు పరిష్కారం చూపని వైసిపి నాయకులు నేడు రాజకీయం కోసం టిడిపి పై నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో పనిచేస్తున్న జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, పేదలకు అండగా నిలవడంలో ముందున్న ప్రతి జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ తో సమానం అని ఆయన ప్రశంసించారు.

### పోలీసుల అతి జోక్యం ఎందుకు?

లా అండ్ ఆర్డర్ తీసుకోవాల్సిన పోలీసులు యల్లంరాజు చెరువు విషయంలో అతి జోక్యం చేసుకొని భయభ్రాంతులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని, రెక్కాడితే గాని డొక్కాడని దళితులు చేపలు పట్టుకుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని, అసలు టెండర్లు ముగిసిన మధ్యవర్తుల పెత్తనం ఏమిటని, ఇందుకు పోలీసుల మద్దతు ఏమిటని ఆయన ప్రశ్నించారు. శాంతి భద్రతలను చూసుకుంటే చాలని గ్రామాలలో కొత్త కొత్త శాంతిభద్రతల సమస్యలను సృష్టించవద్దని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలపై పోలీసుల అతి జోక్యం ఇబ్బందులు కలిగిస్తుందని, ఇప్పటికైనా పేదలకు సంబంధించి ఎటువంటి విషయాలలో అయినా చట్టబద్ధంగా పేదలకు న్యాయం చేసేలా పోలీసులు వ్యవహరించాలని, కొందరి అతి జోక్యం వలన దళారులు బాగుపడతారేమో కానీ అనేకమంది దళితులు ఇబ్బంది పడతారని, ప్రకృతి పరంగా వచ్చే చేపలపై కూడా బడుగు బలహీన వర్గాలకు హక్కు లేదంటే ఎలా అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలను అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రయత్నిస్తుంటే, కొందరు దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వారి చర్యలకు టిడిపి రంగు పూసి ప్రతిపక్ష పార్టీల వద్ద పలుచన చేయడం పద్ధతి కాదని, కావున వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం యల్లంరాజు చెరువులో చేపల వేటకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దళితులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని, అలా అందే వరకు ఉన్నతాధికారుల నుంచే కాకుండా దళితులకు అండగా తెలుగుదేశం తరఫున తాము ఉంటామని ఆయన తెలియజేశారు





# పవన్‌తో మంత్రి నిమ్మల భేటీ

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై గ్రామస్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రతి నీటి బొట్టు విలువైనదే అని... నీటి వృథాను అరికట్టాలని చెప్పారు. కాలువల్లో పూడిక తొలగింపు, నీటి గట్టుల లీకేజీల నివారణపై దృష్టి సారించాలన్నారు. కాకినాడ జిల్లా, పిఠాపురంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా భుజం శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని నిమ్మల ఆకాంక్షించారు.



# సిదిరితో జగన్...ములాఖత్ రద్దు

మొదటిపేజీ తరువాయి

**శ్రీకాకుళం,జూలై30(ప్రజా సీమ)**

వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు. సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. ఈ విషయంపై జైలర్.. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్ అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. ఇకచేసేది లేక జైలు వద్ద అప్పలరాజు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. అంతకుముందు విశ్వాఖ చేరుకున్న జగన్ అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీకాకుళం చేరుకున్నారు. ప్రస్తుతం అంపోలు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఆయన జైలులో ములాఖత్ ద్వారా పరామర్శించాలనుకున్నారు. ఎన్నికల అనంతరం జగన్ శ్రీకాకుళం జిల్లాకు రావడం ఇదే తొలిసారి కావడంతో వైసీపీ శ్రేణులు ఈ పర్యటనకు ప్రాధాన్యం ఇచ్చాయి. సీదిరి అప్పలరాజు కుమారుడు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో, కుమారుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై పోలీసులు అప్పలరాజును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనను పరామర్శించడానికి ఇక్కడికి చేరుకున్నారు. భోగాపురం, పూసపాటిరేగ, పైడి భీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల మీదుగా అంపోలు జిల్లా జైలుకు చేరుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు అప్పలరాజుతో ములాఖత్ నిర్వహించాలనుకున్నారు. అయితే, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించారు పోలీసులు.. జైలు వద్ద ములాఖత్‌కు మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. ర్యాలీలు, భారీ జనసమీకరణకు అనుమతి లేదని శ్రీకాకుళం పోలీసులు స్పష్టం చేశారు. గతంలో క్రౌడ్ గ్యాదరింగ్‌ల సమయంలో చోటుచేసుకున్న ఘటనలు, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన, శాంతిభద్రతల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు..అయినా జగన్ సమయానికి అక్కడికి చేరుకోలేక పోయారు.

# మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అభిజీత్ దీప్కే మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఆందోళనలను విరమించిన తర్వాత వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి నిరసనకారులను గుర్తించి వేధిస్తున్నాయని ఆరోపించారు. ఆయా ప్రభుత్వాలు వెంటనే ఈ వేధింపులను ఆపాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థులు, యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యార్థుల్లో ఉన్న ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదన్నారు. యువత ఆగ్రహం ఒక్క మంత్రిపై కాదని, కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. యువతలో ఉన్న అసంతృప్తిని బీజేపీ ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతోందని అభిజీత్ విమర్శించారు. ఇలాగే విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటే ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని అభిజీత్ హెచ్చరించారు. వీరు ఉగ్రవాదులు కాదని, దేశ భవిష్యత్తని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును ఇలాంటి పరిస్థితులకు గురి చేస్తే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లే అవసరమైతే ప్రభుత్వాన్నీ మార్చే ఉద్యమం చేపడతామని తేల్చిచెప్పారు. ఈసారి ఆందోళన మరింత భారీస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. ఢిల్లీ జంతర్‌మంతర్‌లో సీజేపీ నిరసన సందర్భంగా విద్యార్థులపై పె÷–లలెట్ గన్ వినియోగించిన ఘటనపైనా అభిజీత్ స్పందించారు. అమిత్ షా అయినా, మరెవరైనా సరే పెల్లెట్ గన్ కాల్పులకు ఆదేశాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం సీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకోవడంపై వచ్చిన విమర్శలను సీజేపీ వ్యవస్థాపకుడు తిప్పికొట్టారు. కార్యకర్తలు 36 రోజుల పాటు ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా కష్టపడి పోరాడారని, అలాంటి విజయం తర్వాత సంబరాలు చేసుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీజేపీ కూడా సంబరాలు చేసుకుంటుందని గుర్తు చేశారు. తమ కార్యకర్తలు బీజేపీ మాదిరిగా రహదారులను దిగ్బంధం చేయలేదన్నారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను పార్లమెంట్‌లో బీజేపీ సన్మానించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న తర్వాత ఆయనను సన్మానించడం ద్వారా బీజేపీ ఏ సందేశం ఇవ్వాలనుకుంటోందని ప్రశ్నించారు. పేపర్ లీక్ కేసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదని అభిజీత్ ఆరోపించారు. ప్రధాని మోదీ మూడు రోజుల క్రితం పేపర్ లీక్ కేసుల కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని, అయితే తొలి విచారణకే సీబీఐ తరఫు న్యాయవాది హాజరుకాకపోవడంతో కేసు వాయిదా పడిందని విమర్శించారు. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన విమర్శలపైనా అభిజీత్ దీప్కే స్పందించారు. ఆమె పార్ట్‌టైమ్ రాజకీయ నాయకురాలని, సీరియస్ రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యలకే తాను స్పందిస్తానని వ్యాఖ్యానించారు.

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు...

మొదటిపేజీ తరువాయి

అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ÷–లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియ నుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణతో పాటు నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు, పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.

## ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. గుమతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. త ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు మరింతగా ఎగుమతి చేసేందుకు రాష్ట్రంలో అనుకూల వాతావరణం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అధికారులతో సమన్వయం పెంపొందించి రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి మరింత కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక, సంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డా.జి.ముకుంద రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఎగుమతుల ప్రోత్సాహక సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు

తాము ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించ బోమని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్వయంగా తనకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చైనా, రష్యాల నుంచి ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని గత వారం ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేశారు. చైనా నుంచి దాదాపు 60 మిలియన్ డాలర్లకు పైగా విలువైన 400 షోల్డర్గ÷ర్డ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల కొనుగోలుకు ఒప్పందం జరిగింది. వీటితో తమ గగనతల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరాన్ భావిస్తోంది. అయితే.. ఈ డీల్‌కు టెహ్రాన్ పక్షాన హాంకాంగ్ చెందిన ఝూంగ్‌కింగ్ బావోషాంగ్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మధ్యవర్తిగా ఉంది. ఈ క్షిపణులను ఉత్తర చైనా నుంచి పాకిస్థాన్ మీదుగా ఇరాన్‌లోకి చేర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కాకపోతే వీటిని భూమార్గంలో తరలిస్తారా..? గగనతలంలో తీసుకెళతారా అనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఈ కథనాలను చైనా కొట్టిపారేయడం గమనార్హం. ఈ క్రమంలోనే తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ అంశంపై స్పందించారు.

### ఉత్తరాంధ్రకు మకుటాయమానం.. భోగాపురం విమానాశ్రయం

అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్‌లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు.'ఫ్లైయింగ్ ఫిష్' ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్క లేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వర్షాలపై మంత్రి కోమటి రెడ్డి ఆరా

మొదటిపేజీ తరువాయి

వర్షాల వల్ల ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలు, ఆర్ అండ్ బీ డివిజన్ల వారీగా రోడ్లు, బ్రిడ్జిలు, లో కాజ్‌వేలు, కల్వర్టుల వివరాలపై ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, లో కాజ్‌వేలు, కోతకు గురైన రోడ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల వద్ద తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ఫీల్డ్ రిపోర్ట్ తయారు చేయాలని, క్షేత్రస్థాయి ఇంజినీర్లతో మొబైల్ ఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని వెల్లడించారు. ఈఎన్సీ నుంచి ఏఈ వరకూ అందరు పూర్తి అలెర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## ఓటరు జాబితా సవరణతో పథకాలకు సంబంధం లేదు

(ప్రజా సీమ) ):

రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణకు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, ప్రభుత్వం పథకాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించేందుకు మరో నాలుగు రోజులు గడువు మాత్రమే ఉన్నందున ఆగస్టు మూడవ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 76శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం పూర్తయిందని, ఇందులో ఖానాపూర్, బాల్కొండ, ఎల్లారెడ్డి, హుజూర్ నగర్, నర్సంపేట్, వర్ధన్నపేట్, పరకాల, బోధ్ నియోజకవర్గాల్లో 100శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇందుకు సంబంధించిన అధికారులను సిఇఓ ప్రశంసించారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జిహెచ్ఎంసితో పాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం లిం పట్టణ ప్రాంతాలలో డిజిటలైజేషన్ ప్రక్రియపై సంబంధిత డిఇఓలు ప్రత్యేక దృష్టి సారించి డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాలను డిజటలైజేషన్ చేయడంలో ఓటరు పేర్లను తప్పులు లేకుండా అప్ లోడ్ చేసేలా బిఎల్ఓలు, సూపర్ వైజర్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇఆర్ఓ, ఎఇఆర్ఓలు దీనిపై సమీక్షించి తప్పులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ లో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓలు, సూపర్ వైజర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఇఓ హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల రాష్నాలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు

ప్రజాసీమ

# కాట్రేనికోనలో తాగునీటి పైపులైన్ల మరమ్మత్తు పనుల పరిశీలన

## లీకేజీలను తక్షణమే అరికట్టాలని ఎంపీడీఓ ఆదేశం

(ప్రజా సీమ) :

కాట్రేనికోన మండల కేంద్రమైన కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న తాగునీటి పైపులైను మరమ్మత్తు పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) బి.రాజేశ్వరరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో వేసవి లేదా సాధారణ రోజుల్లో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు నిరంతరం శుద్ధమైన తాగునీరు అందించేందుకు క్షేత్ర స్థాయిలో పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలని పంచాయతీ కార్యదర్శి జె.వి.సత్యన్నారాయణను ఆయన ఆదేశించారు. పంచాయతీ పరిధిలోని ప్రతి వీధిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా పైపులైన్ల లీకేజీలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి తక్షణమే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వానికి తావివ్వరాదని సిబ్బందిని హెచ్చరించారు. కలుషిత నీరు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎన్.శంకర్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి జె.వి.సత్యన్నారాయణతో పాటు స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

## లచ్చిరాజు చెరువు పరిసరాల్లో అధికారుల పర్యటన

(ప్రజా సీమ)

కాట్రేనికోన గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం లచ్చిరాజు చెరువు పరిసర ప్రాంత పంట భూములకు తక్షణమే రహదారిని ఏర్పాటు చేయాలని, అక్కడ ఉన్న ఆక్రమణలను త్వరితగతిన తొలగించాలని కోరుతూ స్థానిక రైతాంగం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. రైతుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ బి.రాజేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఎన్.శంకర్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మరియు స్వర్ణ గ్రామ, పంచాయతీ క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి లచ్చిరాజు చెరువు పరిసరాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను, పంటల తరలింపు కష్టాలను అధికారులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను అడిగి తెలుసుకుంటూ.. సదరు రహదారి నిర్మాణానికి మరియు శాశ్వత పరిష్కారానికి అవసరమైన సమగ్ర నివేదికలు, ప్రతిపాదనలను వెంటనే రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణలను తొలగించి రైతులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం

## డోర్ టు డోర్

పుల్లంపేట,(ప్రజా సీమ)

పుల్లంపేట మండలంలోని గారాల మడుగు పంచాయతీ సీతారాంపేట,పుత్తనవారిపల్లి పంచాయతీ,జాగువారిపల్లి పంచాయతీ ప్రకాష్ నగర్ కాలనీలో టి.డి.పి అధ్యక్షుడు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి తెలియజేసి మంచి ప్రభుత్వానికి అండదండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి నాయకులు భీమిశెట్టి నారాయణ,బోడావెంకటరమణ ఉమ్మడి నరేంద్ర,భీమిశెట్టి గంగాధర్, వెంకటరమణ మేరువ శంకరయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేట ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)

(ప్రజా సీమ) :

జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్సీ బాలుర (హాస్టల్)ను ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో తీవ్రమైన తాగునీటి సమస్య కారణంగా పలువురు విద్యార్థులు పాఠశాలకు హాజరు కాలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ అధికారులతో మాట్లాడి కొత్త బోరు మంజూరు చేయించారు. పనులు ప్రారంభించేందుకు సమయం పట్టే అవకాశం ఉండటంతో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్‌తో కూడా మాట్లాడి, బోరు తవ్వకం పనులను అత్యవసరంగా చేపట్టాలని ఆదేశించారు .అలాగే హాస్టల్‌లో సుమారు 149 మంది విద్యార్థులు ఉండగా, సరిపడా వసతి లేక ఇరుకుగా పడుకోవడం, కొందరు గోడల అరలపై నిద్రించాల్సిన పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్‌తో చర్చించి, హాస్టల్‌లో ఉన్న ఎ్యూజటైా కార్యాలయాన్ని పక్కనున్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు మార్చి, ఆ స్థలాన్ని విద్యార్థుల వసతి కోసం వినియోగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన నిద్ర వసతి కల్పించే చర్యలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, ఈ హాస్టల్‌కు చాలా కాలంగా వంటవాడు (కుక్) లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి డిప్యూటేషన్ లేదా బదిలీ ద్వారా వీలైనంత త్వరగా కుక్‌ను నియమించాలని సూచించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు .విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, వసతి సౌకర్యాలను మెరుగుపరచడం, కుక్ నియామకానికి చర్యలు చేపట్టడం పట్ల విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజకుమార్, ఎవీ నాగేశ్వరరావు, కరుణాకర్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక విద్యార్థులకు సీట్లు కేటాయించి, పబ్లిక్ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయాలి

## ఏపీఎండీసి సీపీఓ గోపీనాథ్‌కు వినతిపత్రం అందజేసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

## స్థానిక పేద పిల్లలకు కాకుండా ఇతరులకు సీట్లు కేటాయించడంపై ఆగ్రహం

(ప్రజా సీమ)

తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లె మండలం, మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏపీఎండీసీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఏర్పాటు చేసిన ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్‌లో ఎదురవుతున్న సమస్యలపై బుధవారం సీపీఓ గోపీనాథ్‌కు రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు డి ఆర్ యు సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో ఏర్పాటు చేసిన ఈ పబ్లిక్ స్కూల్‌లో స్థానిక డేంజర్ జోన్ పరిధిలోని గ్రామాల పిల్లలకు, కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు, ఏపీఎండీసీ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని యాజమాన్యం గతంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ, నేడు స్థానిక పిల్లలకు సీట్లు ఇవ్వకుండా, దరఖాస్తు ఫారమ్ పేరిట ఒక్కొక్కరి వద్ద రూ. 300 వసూలు చేసి ఏకాంబరంగా తిరస్కరించడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 150 మందికి పైగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి, సీట్లు లేవని చెప్పడం తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.?విద్యా నాణ్యత లోపం – అదనపు ఫీజుల భారం :మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సులోరియాలో ఏపీఎండీసీ నడుపుతున్న స్కూల్‌లో సీబీఎస్ఈ (జదీూజు) సిలబస్‌ను, స్థానికులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నారని, కానీ మంగంపేట స్కూల్‌లో మాత్రం సాధారణ సిలబస్ పెట్టి నాణ్యత లేని విద్యను అందిస్తున్నారని మండిపడ్డారు. స్కూల్‌లో కనీసం విద్యార్థులకు సరిపడా లైబ్రరీ సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయమన్నారు. రూ. 2,500 ఉండే పుస్తకాల ధరలను రూ. 6,000 నుండి రూ. 15,000 వరకు పెంచడమే కాకుండా, స్కూల్ ఫీజులను సైతం రూ. 6,000 నుండి రూ. 9,000 వరకు అదనంగా పెంచి తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారని విమర్శించారు.?గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల చొరవతో మధ్యాహ్న భోజన పథకం, , కంప్యూ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, నేడు ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి వెళ్లడంతో విద్యా ప్రమాణాలు క్షీణించాయని ఆరోపించారు. మంగంపేట నుంచి వందల కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్న ఏపీఎండీసీ, స్థానిక పిల్లల చదువుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఈ సమస్యలపై తక్షణమే విచారణ జరిపి, మంగంపేట ఏపీఎండీసీ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేయాలని, స్థానిక పిల్లలందరికీ ప్రాధాన్యత పై సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం తీరు మారకపోతే భవిష్యత్తులో న్యాయస్థానాన్ని (హైకోర్టు) ఆశ్రయిస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో ఓరుగంటి అనిల్, వెంకటేష్, అనిల్ స్వామి, సురేష్, రమణ, సుబ్బయ్య, వెంకటరమణ, పరశురాము, బాబు, హరి, వెంకట సుబ్బమ్మ, లచ్చుమ్మ, మునిలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీ అత్యంత పారదర్శకం... లొసుగులు చూపిస్తే పదవి వదులుకుంటా!

## ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షం నిందలు వేస్తోందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ధ్వజం

(ప్రజా సీమ) :

కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై ప్రతిపక్ష వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని, డీఎస్సీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలు లేదల రాజశేఖర్ తీవ్రస్థాయిలో బహిరంగ సవాల్ విసిరారు. గురువారం కాకినాడ రూరల్ సర్పవరంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న పారదర్శకమైన పేరును, ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష వైసీపీ నిందలు వేస్తోందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమానికి, ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా పొరపాట్లు జరిగితే నైతిక బాధ్యత వహించడానికి ఈ ప్రజా ప్రభుపరిమితం కాకుండా, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమల స్థాపన ధ్య మరింత విస్తరిస్తున్నామని, కొత్తగా అర్హత సాధించిన లబ్ధిదారులకు వచ్చే నెల నుండి గృహ సంబంధిత ప్రయోజనాలను అందించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే కి పడిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని ఎమ్మెల్సీ రాజశేఖర్ స్పష్టం చేశారు.



# రైతుబజార్లలో రాయితీపై సన్న బియ్యం

## ఆగస్టు 3 నుంచి ప్రత్యేక కౌంటర్లు

(ప్రజా సీమ)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సామాన్య ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించేందుకు మరియు ఐఎ నుంచి జిల్లాలోని ప్రధాన రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా రాయితీ బియ్యం విక్రయాలు చేపట్టనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్. నైడియా దేవి ప్రకటించారు. అమలాపురంలోని జేసీ ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం కిలో ?50 లకే, అలాగే స్టీమ్ రైస్ కిలో ?52 లకే వినియోగదారులకు లభ్యమవుతాయని స్పష్టం చేశారు. ప్రజల రద్దీ అధికంగా ఉండే రైతుబజార్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, రైస్ మిల్లర్లు నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడకుండా తగినంత బియ్యం నిల్వలను నిరంతరం సరఫరా నిల్వల వివరాలను రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, జిల్లాలో ఎక్కడా బియ్యం కొరత తలెత్తకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జేసీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అడపా ఉదయ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్, కోనసీమ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు డి. లక్ష్మీనారాయణ, ఓ పాపారావు తదితరులు పాల్గొని ప్రణాళికబద్ధంగా విక్రయాలు జరిపేందుకు మద్దతు ప్రకటించారు.



ప్రజాసీమ

# "ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర గ్రామాభివృద్ధికి జీపీడీపీ ప్రణాళికలు

**పుల్లంపేటలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ మురళీకృష్ణ సూచనలు**

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లను ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగారూపొందించాలని మండల పరిషత్అభివృద్ధిఅధికారి జయశ్రీఅన్నారు. గురువారం మండలపరిష త్కార్యాలయంలో జీపీడీపీ తయారీపై మండలస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అవసరాలు, స్థానికప్రజల ప్రాధాన్యతలు ,అందుబాటులో ఉన్న వనరులను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి దోహదపడే విధంగా నాణ్యమైన జీపీడీపీ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామ సభల ద్వారాప్రజలఅభిప్రాయాలను సేకరించి, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం, ఉపాధి, సామాజిక సంక్షేమం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. శాఖలమధ్యసమన్వయంతోప్రణాళికలను సిద్ధం చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన గడువులోగా జీపీడీపీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి సిబ్బంది ప్రతి ఇంటి అవసరాలను గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈసందర్భంగా తాసిల్దార్ మురళి కృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామసచివాలయాలు సహా అన్నిశాఖలుసమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజల వాస్తవ అవసరాలను గుర్తించి, భూ



సమస్యలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళికలు సిద్ధం చేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధిసాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజల సూచనలను గ్రామ సభల ద్వారా సేకరించి, పారదర్శకంగా జీపీడీపీ రూపొందించాలని సూచించారు.

శిక్షణలో జీపీడీపీ తయారీ విధానం, గ్రామ సభల నిర్వహణ, డేటా సేకరణ, అవసరాల ప్రాధాన్యత నిర్ణయం, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన, ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాల నమోదు తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీధర్ రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దినేష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పీఆర్ ఏఈ ఫణీంద్ర, జీఎస్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఆనంద్ వర్ధన్. అవినాష్ , డిజిటల్ అసిస్టెంట్లు, విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు సంక్షేమం - ఇంటింటికి తెలుగుదేశం

**- కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు**

**- టిడిపి నాయకులు ఎస్.ఏ మస్తాన్,నాగూర్ వలి ప్రశంసలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

కూటమి ప్రభుత్వ పాలనలో గడపగడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ.మస్తాన్,ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా)లు స్పష్టం చేశారు.గురువారం పట్టణంలోని 13,14 వార్డుల పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల,అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పరిపాలనలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,స్త్రీ శక్తి,అన్న క్యాంటీన్లు వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.అదేవిధంగా ప్రజా రాజధాని అమరావతి,ఆంధ్రుల జీవనాడి పోలవరం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని ప్రశంసించారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు,మున్సిపల్ ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తఇండ్లు దొరస్వామి నాయుడు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మిట్స్ యునివర్శిటీలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం





**- హాజరైన ఫెయిత్ వాకర్ సెక్యూరిటీ సంస్థ డైరెక్టర్ హమీద్ యూనిస్**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం సైబర్ సెక్యూరిటీ మరియు ఫిజికల్ సెక్యూరిటీ అంశాలపై గురువారం ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని ఫెయిత్ వాకర్ సెక్యూరిటీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ హమీద్ యూనిస్ హాజరయ్యారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ మరియు ఫిజికల్ సెక్యూరిటీ రెండూ సమానంగా కీలకమైనవని తెలిపారు. సమాచార భద్రత,భౌతిక భద్రత,రిస్క్ మేనేజ్మెంట్,సెక్యూరిటీ ఆపరేషన్స్,సర్వైలెన్స్ టెక్నాలజీస్,ఇన్సిడెంట్ రెస్పాన్స్ వంటి అంశాలు ప్రతి సంస్థలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు సైబర్ దాడులు,డేటా భద్రత,ర్యాన్సమ్వేర్ వంటి ముప్పులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు అప్రమత్తత మరియు బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం అవసరమన్నారు.ఫిషింగ్ దాడులు,పాస్వర్డ్ నిర్వహణ,సురక్షిత బ్రౌజింగ్ అలవాట్లు మరియు డేటా రక్షణ వ్యూహాలు వంటి కీలకమైన అంశాలపై విద్యార్థులకు అవగహన కల్పించారు.సైబర్ దాడుల ప్రమాదాలు పెరుగుతున్నందున,వ్యక్తులు వారి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన డేటాను రక్షించుకోవడానికి జ్ఞానాన్ని సమకూర్చడంలో ఇటువంటి వర్క్షాప్లు చాలా అవసరమన్నారు.వ్యాపారాలు మరియు వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న సైబర్ దాడులకు,సున్నితమైన డేటాను రక్షించడానికి మరియు సైబర్ ప్రమాదాలను తగ్గించడానికి అవసరమైన జ్ఞానం మరియు సాధనాలతో ఉద్యోగులు,వ్యాపారాలు మరియు కమ్యూనిటీ సభ్యులను సన్నద్ధం చేయడం ముఖ్య లక్ష్యంగా విద్యార్థులు మెదగాలన్నారు.డేటా ఉల్లంఘనలకు మానవ తప్పిదం ప్రధాన కారణాలలో ఒకటిగా ఉందని,ఫిషింగ్ దాడులు,రాన్సమ్వేర్ మరియు సోషల్ ఇంజనీరింగ్ స్కామ్స్ మరింత అధునాతనంగా మారాయన్నారు.ఫిషింగ్ ఇమెయిల్లను గుర్తించడం,బలమైన పాస్వర్డులను సృష్టించడం మరియు పరికరాలను భద్రపరచడంపై విద్యార్థులకు శిక్షణ అందించారు.సైబర్ సెక్యూరిటీ రంగంలో లభిస్తున్న విస్తృత ఉపాధి అవకాశాలు, పరిశ్రమ అంచనాలు ,ప్రొఫెషనల్ సర్టిఫికేషన్లు, ఇంటర్న్‌షిప్స్ మరియు ఉన్నత విద్య అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు,సమస్య పరిష్కార సామర్థ్యం,జట్టు భావన మరియు నిరంతర అభ్యాసాన్ని అలవర్చుకోవాలని తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్.బ్రహ్మ ప్రకాష్,కో-ఆర్డినేటర్ ఎం. ముత్తురాను,ఎం.షాతిమా బేగం,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటీ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ మొక్కలు నాటే కార్యక్రమం

**- హాజరైన ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి**

మదనపల్లె (ప్రజా సీమ)

: పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ గుత్తా గిరిబాబు చేతుల మీదుగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమైంది.ఆ తర్వాత కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ జి.శ్రీదేవి చేతుల మీదుగా మరికొన్ని మొక్కలు నాటి నీరు పోశారు.కార్యక్రమంలో భాగంగా రావి,మర్రి,వేప,కానుగ మరియు ఇతర మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ శ్రీనివాస్ దేరంగ్,డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఎల్.బి.ప్రదీప్,టి.బాలాజీ,డాక్టర్ కృష్ణవేణి,డాక్టర్ ఎస్.గురుప్రసాద్,మాధవి ఇతర అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏపీ టెట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (ఏపీ టెట్) జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆగస్టు 5 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఏపీ టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 10,620 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లో ఏపీ టెట్ పరీక్షల నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖకు కేటాయించిన విధులు, బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

అలాగే పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు



చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# నడకతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు

**- పద్మ భూషణ్ శ్రీ ఎం,జిల్లా ఏఎస్పీ వెంకట్రాద్రి వెల్లడి**

**- స్వాస్థ్య వాక్‌థాన్ - 2026కి విశేష స్పందన**

మదనపల్లె (ప్రజా సీమ)

స్థానిక స్వాస్థ్య హాస్పిటల్స్ మరియు ది సత్సంగ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురుపూర్ణిమ సందర్భంగా నిర్వహించిన స్వాస్థ్య వాక్‌థాన్ 2026 కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మ భూషణ్ శ్రీ ఎం,జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ వెంకట్రాద్రి ముఖ్య అతిథులుగా పాల్గొని వాక్‌థాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రతిరోజూ నడక ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నడకను భాగంగా చేసుకోవాలని సూచించారు.ఈ వాక్‌థాన్‌లో జ్ఞానోదయ హైస్కూల్,విజయ భారతి స్కూల్,జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల,పీపుల్ ట్రీ స్కూల్,ఆరోగ్యమాత స్కూల్,గురుకుల అప్పర్ ప్రైమరీ స్కూల్,నవ చైతన్య భారతి స్కూల్ విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు,వైద్యులు,స్వాస్థ్య హాస్పిటల్స్ సిబ్బంది,స్వచ్ఛంద సేవకులు పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.దాదాపు వెయ్యిమంది విద్యార్థులు,ప్రజలు ఈ వాక్‌థాన్‌లో పాల్గొని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే సందేశాన్ని సమాజానికి అందించారు.ఆదేవిధంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడం,నిత్య వ్యాయామం,నడక యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని విద్యాసంస్థలు,అధికారులుపాల్గొన్న ప్రతి ఒక్కరికీ స్వాస్థ్య హాస్పిటల్స్,ది సత్సంగ్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.






# కూటమి రెండేళ్ల సంక్షేమ పాలనకు ప్రజల నీరాజనం

**కూటమి రెండేళ్ల సంక్షేమ పాలనకు ప్రజల నీరాజనం**

**- టిడిపి రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం హర్షం**

**- 33,34,35 వార్డుల్లో ఇంటింటికి టిడిపి కార్యక్రమం**

మదనపల్లె (ప్రజా సీమ)

: తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గురువారం మదనపల్లె పట్టణంలో ఇంటింటికి రెండేళ్ల కూటమి సుపరిపాలన విజయాలను ప్రజలకు తెలియజేస్తున్న సందర్భంలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని టిడిపి రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,మదనపల్లె టొమోటో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజలు పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం అందజేసిన రెండేళ్ల సంక్షేమ పాలన కరపత్రాలను అందజేయడం జరుగుతోందని వారు వెల్లడించారు. 33వ వార్డు అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),34వ వార్డు అధ్యక్షులు భాగ్యలక్ష్మి,33వ వార్డు యువత రామిశెట్టి కేశవ,బొమ్మల రెడ్డయ్య,గడ్డం సురేష్,జనార్ధన్,గణేష్ తోపాటు స్థానిక వార్డులో పార్టీ నాయకులు,బూత్ ఇంచార్జిలు,కార్యకర్తలు సంయుక్తంగా ఇంటింటికి వెళ్తూ కూటమి ప్రభుత్వం అందజేసిన రెండేళ్ల సంక్షేమ పాలన కరపత్రం అందజేస్తూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతోపాటు అర్హత కలిగిన వారికి పథకాలు అందుతున్నది,లేనిది



తెలుసుకోవడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో వార్డుల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి పక్షాలు ప్రజలను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తున్నాయని వీటిని తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు .కూటమి ప్రభుత్వం,చంద్రబాబు నాయకత్వంలోనే ప్రజలకు సంక్షేమం,భవిష్యత్తుకు భరోసా,అభివృద్ధి సాధ్యమన్నారు. ఇందులో భాగంగా స్థానిక వార్డు ప్రజలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,ప్రతి ఇంటికి పెన్షన్,తల్లికి వందనంతో పాటు వివిధ పథకాలు ద్వారా లబ్ది పొందుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే ప్రభుత్వ పాలన కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# 8వ వార్డులో వీధి కుక్కల బెడదకు చెక్

**చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాలతో తక్షణ చర్యలు**

**ప్రజల భద్రతే ధ్యేయంగా రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చొరవ**

**రంగంలోకి దిగి స్పెషల్ డ్రైవ్‌ను దగ్గరుండి పర్యవేక్షించిన యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ మొహమ్మద్ అలీ**

రాజంపేట (ప్రజా సీమ):



రాజంపేట పట్టణ పరిధిలోని 8వ వార్డు మరియు ముకుందరగడ్డ ప్రాంతాలలో వీధి కుక్కల సంచారం పెరిగిపోవడంపై రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తక్షణమే స్పందించారు. స్థానిక ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలు ఎదుర్కొంటున్నారనే సమాచారం అందుకున్న వెంటనే, సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు, యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ మొహమ్మద్ అలీ తక్షణమే రంగంలోకి దిగి వీధి కుక్కల సమస్యను పరిష్కరించారు. గురువారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 8వ వార్డు, ముకుందరగడ్డ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వీధి కుక్కలను సురక్షితంగా పట్టుకునే ప్రక్రియను షేక్ మొహమ్మద్ అలీ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించి, ప్రాంతవాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు ముమ్మరం చేశారు. ప్రజా సమస్యలపై మెరుపు వేగంతో స్పందించి కుక్కల భయాల నుండి ఉపశమనం కలిగించిన రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు వార్డు ప్రజలు మరియు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో ఉండి పనులను వేగవంతం చేసిన యూనిట్ ఇన్‌చార్జ్ షేక్ మొహమ్మద్ అలీ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.



# గ్రామాల సమగ్రాభివృద్దే మన లక్ష్యం, తగిన ప్రణాళికలు రూపొందించండి:

**మాజీ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.**

రైల్వే కోడూరు (ప్రజాసీమ):

రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ 2026--2027 శిక్షణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిత, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించే అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు.







# గొల్లప్రోలులో రైల్వే అండర్‌పాస్ వద్ద పారిశుద్ధ్య పనులు

**-కమిషనర్ దివిజా సంపతి ఆకస్మిక తనిఖీ**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణ పరిధిలోని సూరంపేట ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ శ్రీమతి దివిజా సంపతి గురువారం పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద భారీగా మట్టి పేరుకుపోవడాన్ని గమనించిన ఆమె వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు మినీ జేసీబీ సహాయంతో పేరుకుపోయిన మట్టిని తొలగించి, అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో ఆ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రఘు ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు, అమెనిటీ సెక్రటరీ సాయి దుర్గ, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# గొల్లప్రోలు రాయవరం రోడ్డులో తీవ్ర ట్రాఫిక్ సమస్య

**-అధికారులు పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు.**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలోని రాయవరం రోడ్డులో నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా దుకాణాల యజమానులు తోపుడు బండ్లు, తాత్కాలిక వ్యాపారాలను ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోందని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రామాలయం వీధి, తాడిపత్తి రోడ్లు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని తెలిపారు. రోడ్డుపై ఆక్రమణలు, అనధికార వ్యాపారాల కారణంగా అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు వెళ్లడం కష్టంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




# ఆదిత్యలో ఆకట్టుకున్న స్కిల్ టు సొల్యూషన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026






**- ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కళాశాల యాజమాన్యం**

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం,20 రోజుల ఎంఎస్‌ఎంఈ రాంప్ పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం యొక్క ముగింపు కార్యక్రమమైన స్కిల్ టు సొల్యూషన్ - ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026ను జూలై 29,2026న సెమినార్ హాల్ నందు గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఎంఎస్‌ఎంఈ రాంప్ (రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫార్మెన్స్) ఇనిషియేటివ్ కింద నిర్వహించిన ఇంటెన్సివ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ సమయంలో అభివృద్ధి చేసిన వినూత్న,పరిశ్రమ-ఆధారిత ప్రాజెక్టులను ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఎం.నాగమల్లా రెడ్డి,ఆర్.రామమోహన్ రెడ్డి,కార్యదర్శి,కరస్పాండెంట్,ప్రధాన పోషకులుగా వ్యవహరించారు. డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,డైరెక్టర్,పోషకులుగా హాజరుకాగా,డాక్టర్ రాయుడు పెయ్యాల,ప్రిన్సిపాల్,సహ- పోషకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్.మహమ్మద్ షఫీ,ప్రొఫెసర్ అండ్ హెడ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం వారు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం పొడవునా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన లారేఐటీ క్లౌడ్ సొల్యూషన్స్ కు చెందిన వనరుల నిపుణులు కూడా హాజరై,ప్రాజెక్టుల నాణ్యత,సృజనాత్మకత మరియు ఆచరణాత్మక ప్రాసంగికతను ప్రశంసించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్,డెవ్‌ఆప్స్,సైబర్ సెక్యూరిటీ మరియు పరిశ్రమ-ఆధారిత సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి వర్ధమాన సాంకేతిక రంగాలలో తమ పరిష్కారాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఎక్స్‌పో సందర్భంగా విద్యార్థుల బృందాలు తమ ప్రాజెక్టులను సీఎస్‌ఈ ,ఎఐ అండ్ డిఎస్,సీఎస్‌ఈ (ఎఐ),ఈసీఈ,ఈఈఈ, మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన బి.టెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించారు. ఇది సహచరుల నుండి నేర్చుకోవడానికి,జ్ఞానాన్ని పంచుకోవడానికి మరియు పరిశ్రమ నిపుణులతో సంభాషించడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. ఈ ప్రదర్శనలు,ప్రత్యక్ష పారిశ్రామిక శిక్షణ ద్వారా విద్యార్థులలో అభివృద్ధి చెందిన సాంకేతిక నైపుణ్యం,సమస్య పరిష్కార సామర్థ్యాలు, జట్టుకృషి ,నూతన ఆవిష్కరణలను ప్రతిబింబించాయి. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆచరణాత్మక అభ్యాస కార్యక్రమాల ద్వారా విద్య మరియు పారిశ్రామిక రంగాల మధ్య విజయవంతంగా వారధిగా నిలిచినందుకు ఎఐ అండ్ డిఎస్ విభాగాన్ని ప్రముఖులు అభినందించారు. వాస్తవ ప్రపంచ పారిశ్రామిక సవాళ్లను పరిష్కరించే మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడాన్ని కొనసాగించమని వారు విద్యార్థులను ప్రోత్సహించారు. స్కిల్ టు సొల్యూషన్ - ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026ను ఘనవిజయంగా తీర్చిదిద్దినందుకు పాల్గొన్నవారిని,అధ్యాపక బృందాన్ని మరియు రిసోర్స్ పర్సన్‌లను అభినందిస్తూ,పరిశ్రమ-సమన్వయ విద్య మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడంలో సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించిన ప్రిన్సిపాల్ ముగింపు ప్రసంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# 2.66 లక్షల పింఛనుదార్లకు రూ.116.72 కోట్ల పంపిణీకి సిద్ధం

**-ఆగస్టు 1 న పింఛన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్ల --ఆగస్టు నెలలో 221 కొత్తగా స్పౌజ్ పింఛన్లు**

**తొలి రోజే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి --కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

కాకినాడ,(ప్రజా సీమ )



2026 ఆగస్టు నెల 1 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలోని వయోవృద్ధులకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, ఇతర పింఛనుదార్లకు కలిపి 2,66,152 మందికి రూ.116.72 కోట్లు పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం ఉదయం 6.30 గంటల నుంచే లబ్దిదారుల ఇంటి వద్దనే సచివాలయం సిబ్బంది సొమ్ములనూ అందించాలి అన్నారు. అదేవిధంగా ఆగస్టు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 221 స్పౌజ్ పింఛనులు మంజూరు చేసిందన్నారు. తొలి రోజే 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మండలాల వారీగా గండేపల్లి మండలంలోని 8,190 మంది పింఛనుదారులకు రూ.3.63 కోట్లు, గొల్లప్రోలు మండలంలోని 7,455 మందికి రూ.3.27 కోట్లు, గొల్లప్రోలు పట్టణ ప్రాంతంలో 2,794 మందికి రూ.1.21 కోట్లు, జగ్గంపేట మండలం 11,775 మందికి రూ.5.26 కోట్లు, కాజులూరు మండలం 9,636 మందికి రూ.4.2 కోట్లు, కాకినాడ గ్రామీణ మండలంలో 17,961 మందికి రూ.7.82 కోట్లు, కాకినాడ పట్టణ మండలంలోని 28674 మందికి రూ.12.6 కోట్లు, కరప మండలంలోని 11,023 మందికి రూ.4.81 కోట్లు, కిర్లంపూడి మండలంలోని 10,794 మందికి రూ.4.85 కోట్లు, కోటనందూరు మండలంలోని 7,526 మందికి రూ.3.3 కోట్లు, కొత్తపల్లి మండలంలోని 12,180 మందికి రూ.5.21 కోట్లు, పెదపూడి మండలంలోని 10,150 మందికి రూ.4.36 కోట్లు, పెద్దాపురం మండలంలోని 11,341మందికి రూ.4.91 కోట్లు, పెద్దాపురం పట్టణంలోని 5,905 మందికి రూ.2.59 కోట్లు, పిఠాపురం మండలంలోని 10,771 మందికి రూ.4.62 కోట్లు, పిఠాపురం పట్టణంలోని 5518 మందికి రూ.2.41 కోట్లు, ప్రతిపాడు మండలం 11267 మంది పింఛను దారులకు రూ.5 కోట్లు, రౌతులపూడి మండలంలోని 7,769 మందికి రూ.3.42 కోట్లు, సామర్లకోట మండలంలోని 11,326మందికి రూ.4.91 కోట్లు, సామర్లకోట పట్టణంలోని 6,133 మందికి రూ.2.7 కోట్లు, శంఖవరం మండలంలోని 7,371మందికి రూ.3.22 కోట్లు, తాళ్ళరేవు మండలంలోని 11,205 మందికి రూ.4.92 కోట్లు, తొండంగి మండలంలోని 12,158 మందికి రూ.5.39 కోట్లు, తుని మండలంలోని 11,993 మందికి రూ.5.31 కోట్లు, తుని పట్టణంలోని 5,163 మందికి రూ. 2.32 కోట్లు, ఏలేశ్వరం మండలంలోని 6,485 మందికి రూ.2.89 కోట్లు, ఏలేశ్వరం పట్టణంలోని 3,589 పింఛనుదార్లకు రూ.1.58 కోట్లు చొప్పున జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,66,152 పింఛను దార్లకు రూ.116.72కోట్ల నగదును ఆగస్టు 1న పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సకాలంలో పూర్తి చేసేలా అధికారులు, కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# వివేకానంద పాఠశాలకు ప్రతిరోజూ నీటి ట్యాంకర్

**- టీడీపీ నేత మండిపల్లి మధుసూదన్ రెడ్డి ఔదార్యం**

**- విద్యార్థులు,తల్లిదండ్రుల ప్రసంశలు**

మదనపల్లె (ప్రజా సీమ) :



పట్టణంలోని రామిరెడ్డి లేఔట్‌లో ఉన్న వివేకానంద పాఠశాలలో తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న టీడీపీ 32వ వార్డు ఇంచార్జ్ మండిపల్లి (జెసిబి) మధుసూదన్ రెడ్డి వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా ఆదేశాల మేరకు పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిశీలించిన మధుసూదన్ రెడ్డి,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిషారం లభించే వరకు ప్రతిరోజూ ఒక నీటి ట్యాంకర్‌ను పాఠశాలకు పంపించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థుల సంక్షేమం,వారి ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని,ప్రజా సమస్యల పరిష్కారంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు. నీటి సమస్యపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన టీడీపీ 32వ వార్డు ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డికి పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసీమ

# గుర్రపుడెక్క ప్రాసెసింగుతో మహిళలకు జీవనోపాధి







## కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేశీధర ప్రసాద్ వెల్లడి

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

కాకినాడ,నీటి వనరుల్లో విపరీతంగా పెరిగిపోయి పర్యావరణానికి, జల చరాలకు ముప్పుగా మారుతున్న గుర్రపు డెక్క (వాటర్ హైసింత్) మొక్కల బెడదను నివారించడంతో పాటు, వాటిని ఉపయోగ కరమైన వస్తువులుగా మార్చి గ్రామీణ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టిందని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేశీధర ప్రసాద్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ నుండి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి వరకు డిఆర్డిఏ, మెప్మా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి గుర్రపు డెక్క నివారణ, డ్వాక్రా, మెప్మా మహిళలకు ఉపాధి కల్పన, గుర్రపు డెక్క ప్రాసెసింగ్, ఎండబెట్టే విధానాలు, శిక్షణ ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం జిల్లా కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తుని పర్యటన సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు నీటి వనరుల్లో ఇప్పటికే పేరుకు పోయిన గుర్రపు డెక్కను తొలగించి, ఎండబెట్టి ప్రాసెసింగ్ చేసే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించాలని ఆదేశించారని, అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మెప్మా పరిధిలో పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీల నుండి 70 మంది మహిళలకు. డి.ఆర్.డి.ఎ పరిధిలో కాజులూరు, కరప, యు.కొత్తపల్లి, పెదపూడి మండలాల నుండి 80 మంది మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తం 4 బృందాలుగా ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

నీటిలోని ఆక్సిజన్ను హరించి జల చరాల నాశనానికి కారణమయ్యే ఈ కలుపు మొక్కలను తొలగించి, ప్రాసెసింగ్ చేయడం ద్వారా బుట్టలు, చాపలు, బ్యాగులు, ఆకర్షణీయమైన అలంకరణ వస్తువులు తయారు చేయవచ్చు నన్నారు. ఈ ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌలభ్యాన్ని కల్పించి, వ్యర్థాలను సంపదగా మార్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమన్నారు. మహిళలకు శిక్షణా కార్యక్రమాలు ఆగస్టు 5 వ తేదీ నాటికి తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. గుర్రపు డెక్కను ఎండ బెట్టేందుకు గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు భవనాల పైభాగాలు, తగిన ఖాళీ స్థలాలను గుర్తించి ఆగస్టు 10 నాటికి ఎంపిక చేయాలని ఆయా మండల, మునిసిపల్ అధికార్లను ఆదేశించారు. కాలువల నుండి సేకరించిన గుర్రపు డెక్కను ఎండ బెట్టే స్థలాలకు తరలించేందుకు అవసరమైన ట్రాక్టర్లను ఎం.పి.డి.ఓలు, తాహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లే సమకూర్చు కోవాలి అన్నారు. సెప్టెంబర్ మాసంలో ఎండ బెట్టడం, ప్రాసెసింగ్ చేయడం విధానాలపై శిక్షణ పూర్తి చేసి మహిళలను పూర్తి స్థాయిలో ఉత్పత్తుల తయారీకి సిద్ధం చేయాలని ఆదేశించారు. అక్టోబర్ 2 నుండి ఉత్పత్తులను ప్రారంభించాలన్నారు. ఈ శబ్ద దృశ్య మాధ్యమ సమావేశంలో డి.ఆర్.డి.ఎ. పీడీ. జి.శ్రీనివాసరావు, మెప్మా పీడీ శైలజ, ఎ.పి.డి. ఎం.ఎం.జిలాని తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పిఠాపురం రైతుల పాలాభిషేకం.

## పవన్‌కు కృతజ్ఞతలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )



పిఠాపురం నియోజకవర్గ గొల్లప్రోలు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రైతులు గురువారం పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. గొల్లప్రోలు టోల్‌గేట్ సమీపంలోని పీబీసీ కాలువ పిడిందొడ్డి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే పెండేం దొరబాబు, నాయకుడు ఓదూరు కిషోర్ పాల్గొని పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, సాగునీటి సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా పరిగణించి అధికారులతో సమీక్ష నిర్వహించి, ఏలేరు వ్యవస్థ ద్వారా 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించారని తెలిపారు. దీంతో సుమారు 53 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిందని, రైతులకు ఎంతో ఊరట కలిగిందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకుడిగా నిలిచారని కొనియాడారు. రైతులు కూడా తమ సాగునీటి సమస్యను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు ధాత్రి ఫౌండేషన్ పెద్దపీట





## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు

## - శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం

మదనపల్లె (ప్రజా సీమ)

: మహిళా సాధికారతకు ధాత్రి ఫౌండేషన్ బాటలు వేస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు దీనికి సహకరిస్తున్న అనంత చారిటబుల్ ట్రస్ట్ కి అభినందనలు తెలియజేశారు. బి.కే.పల్లి ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ అనంత చారిటబుల్ ట్రస్టు ద్వారా 3 నెలల పాటు నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరుకాగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి శాలువాతో సన్మానించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాత్రి ఫౌండేషన్ మహిళలకు చేయూతనిస్తూ ఎంతోమంది మహిళల జీవితాలకు వెలుగునిస్తోందని కొనియాడారు. అంతేకాకుండా ఆనంద నిలయం పేరిట వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధుల అలనాపాలన చూస్తున్నారన్నారు. సేవా కార్యక్రమాలలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న ధాత్రి ఫౌండేషన్ కి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ తమ సంస్థలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ద మనసుతో హాజరై మమ్మెలను ఎంతో ఉత్తేజపరుస్తున్నారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని కొనియాడారు. తమ ఫౌండేషన్ సేవలను గుర్తించి స్థలం కేటాయిస్తామనడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం టైలరింగ్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ధాత్రి ఫౌండేషన్

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు

## - టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ ప్రదానం

మదనపల్లె (ప్రజా సీమ)

: మహిళా సాధికారతకు ధాత్రి ఫౌండేషన్ బాటలు వేస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. బి.కే.పల్లి ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరుకాగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి శాలువాతో సన్మానించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాత్రి ఫౌండేషన్ మహిళలకు చేయూతనిస్తూ ఎంతోమంది మహిళల జీవితాలకు వెలుగునిస్తోందని కొనియాడారు. అంతేకాకుండా ఆనంద నిలయం పేరిట వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వృద్ధుల అలనాపాలన చూస్తున్నారన్నారు. సేవా కార్యక్రమాలలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న ధాత్రి ఫౌండేషన్ కి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ తమ సంస్థలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ద మనసుతో హాజరై మమ్మెలను ఎంతో ఉత్తేజపరుస్తున్నారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని కొనియాడారు. తమ ఫౌండేషన్ సేవలను గుర్తించి స్థలం కేటాయిస్తామనడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం టైలరింగ్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.





# డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

## పిడిబాకు, సెల్‌ఫోన్ స్వాధీనం

## కడప రిమ్స్ సీఐ రాజగోపాల్

కడప, జూలై 30 (ప్రజా సీమ):

కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జూన్ 10న సంచలనం సృష్టించిన డ్రైవర్ వంశీ హత్య కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రిమ్స్ సీఐ రాజగోపాల్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన చింతా రామసుబ్బారెడ్డి (60)ను గురువారం అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి ఒక పిడిబాకు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రామసుబ్బారెడ్డి వద్ద కార్ డ్రైవర్గా పనిచేస్తున్న వంశీకి, తన భార్యతో అక్రమ సంబంధం ఉందని రామసుబ్బారెడ్డి కొంతకా లంగా అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో వంశీ తన మాట పట్టించుకోవడం లేదనే ఆగ్రహంతో అతన్ని హత్య చేయాలని పథకం రచించాడు. ప్రణాళిక ప్రకారం వంశీని సింగపూర్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటికి తీసుకెళ్లి కత్తులతో దాడి చేసి హత్య చేసిన అనంతరం, మృతదేహాన్ని ఒంటిమిట్ట మండలం సాలాబాదు రోడ్డులో సోమశిల జలాశయం సమీపంలోని నిర్జన ప్రాంతంలో పడవేసినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన రిమ్స్ పోలీస్ స్టేషన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ లక్ష్మీనారాయణతో పాటు పోలీసు సిబ్బంది ప్రసాద్, నాగరాజు తదితరులను జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్, కడప డీఎస్పీ బాలస్వామి రెడ్డి అభినందించినట్లు సీఐ తెలిపారు.



# గొల్లప్రోలులో గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి) పరిధిలోని రంగప్ప చెరువు సచివాలయం పరిధిలో మాతా శిశు సంక్షేమ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీలోని గర్భిణీ తల్లుల ఇళ్లను ఏఎన్ఎం శివకుమారి,ఆశా కార్యకర్తలు గృహ దర్శనం (హోమ్ విజిట్) చేశారు. ఈ సందర్భంగా గర్భిణీల ఆరోగ్య స్థితిగతులను,వారు తీసుకుంటున్న పౌష్టికాహార వివరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ బీపీ,షుగర్, ఎత్తు,బరువు,రక్తంలో హిమోగ్లోబిన్ శాతంతో పాటు బ్లడ్ గ్రూపింగ్ వంటి కీలక వైటల్స్ పరీక్షలను నిర్వహించారు.

### ఆరోగ్య విద్య,పోషక విలువలపై అవగాహన:

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న టేక్ హోమ్ రేషన్ పొందుతున్న స్థితిని, పీఎంఎస్ఎంఏ హెల్త్ చెకప్స్ విజిట్ అవశ్యకతను గర్భిణీలకు వివరించారు. అనంతరం ఏఎన్ఎం శివకుమారి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా టెటానస్, డిఫ్తీరియా టీకాలు వేయించుకోవాలని,ఐరన్ ఫోలిక్ యాసిడ్ (ఐఎఫ్ఏ) కాల్షియం బిళ్ళలను నిరంతరం వాడాలని సూచించారు. నిత్యం ఆహారంలో ఆకుకూరలు,పప్పులు,గుడ్లు ఇతర పోషక విలువలు గల ఆహారాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే వైద్యుల పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసీ ఫౌండేషన్ భారత్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగినేని గోవిందు

## - శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

మదనపల్లె (ప్రజా సీమ) :



ఆదివాసీ ఫౌండేషన్ భారత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగినేని గోవిందు వాల్మీకిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ ఫౌండేషన్ నెషనల్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గోపాల్,నేషనల్ మహిళా ప్రెసిడెంట్ మంజులత,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమోష్ తదితరులకు గోవిందు నాగినేని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ఫౌండేషన్ భారత్ సంస్థ ద్వారా వాల్మీకి బోయ,గిరిజన,పేద,బడుగు,బలహీన,అణగారిన వర్గాల కు,విద్య,వైద్యం,వారికి ఆరోగ్య సంరక్షణపైన అవగాహనతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునే విదంగా వారు అన్నివిధాలుగా అభివృద్ధి చెందడానికి అండగా ఉండడంతోపాటు చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వారికి స్వయం ఉపాధిని కల్పించడానికి ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.

ప్రజాసీమ

# నేడు పిఠాపురంలో 'వన్ మంత్ - వన్ విలేజ్ -ఫోర్ విజిట్స్' కార్యక్రమం

**ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాడా కార్యాలయంలో**

**నిర్వహణఅధికారులంతా ఉదయం 9:30 గంటలకే హాజరుకావాలని ఆదేశం**

పిఠాపురం (ప్రజా సీమ ):

పిఠాపురం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నేడు 31వ తేదీ (శుక్రవారం) "వన్ మంత్ -- వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్" (ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పిఠాపురంలోని పాడా (ఘాణాణా) కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించనున్నారు. నియోజకవర్గ ప్రజలు, అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారులకు కఠిన ఆదేశాలు:ఈ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయికి చెందిన అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకే అధికారులు అందరూ పిఠాపురం పాడా కార్యాలయానికి చేరుకోవాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

# వ్యాధి నిర్ధారణ సేవలను మరింత బలోపేతం చేయాలి

**పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అదనపు డీఎంహెచ్ఓ డా. రాధిక ఆకస్మిక తనిఖీ**

పీలేరు (ప్రజా సీమ)

వ్యాధి నిర్ధారణ పరీక్షల సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డా. రాధిక పేర్కొన్నారు.గురువారం పీలేరు ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసీటీసీ మరియు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రయోగశాల సిబ్బందితో సమావేశమై జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం ( ఎన్ టి ఈ పి ) అమలు తీరును సమీక్షించారు.ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షలు, రోగులకు అందిస్తున్న సేవలు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సూచించారు.అలాగే రోగులకు నాణ్యమైన సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, వ్యాధుల నిర్ధారణలో ఖచ్చితత్వం, వేగం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డా. రాధిక ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా అధికారిక బృంద సభ్యులు సుధాకర్ రాజు, డీపీసీ చెన్నారెడ్డి, ఎన్టీఈపీ సిబ్బంది పవన్ కుమార్, ఎస్టీఎస్ మోహన్, ఎంపీహెచ్ఎస్ ధనలక్ష్మి, ఎల్టీఈ మోహన్, కౌన్సిలర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో పంచాయతీలకు మహర్దశ

**- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- ఘనస్వాగతం పలికిన ఆర్.జె వెంకటేష్,టిడిపి నేతలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

నియోజకవర్గంలోని నిమ్మనపల్లి మండలం,రాచవేటివారిపల్లి పంచాయతీ,ఎగువమాచి రెడ్డిగారి పల్లిలో గురువారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్,గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.తెలుగు యువత అధ్యక్షుడు ఎస్. వెంకటరమణారెడ్డి ఇటీవల బస్సు ప్రమాదంలో గాయపడగా ఇంటికి వెళ్లి పరామర్శించారు.పాఠశాల వద్ద వేసిన త్రాగునీటి బోరుకి మోటార్ బిగించాలని గ్రామస్తులు కోరగా వెంటనే మోటర్ బిగించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ కింద వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్.జే వెంకటేష్ మాట్లాడుతూ కూటమి పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రశంసించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిమ్మనపల్లి మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున,సింగిల్ విండో అధ్యక్షులు రమణ,శ్రీపతి,పిల్లి రవి, శివకృష్ణ,మునిరత్న,మాజీ సర్పంచ్ రమణ,మధు,ఇండ్ల వెంకటరమణ,ఎంపీడీవో,ఎలక్ట్రికల్ ఏఈ,ఆర్డబ్ల్యూఎస్,పంచాయతీరాజ్ ఏఈలు,గ్రామ సెక్రటరీలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కార్మిక నేతలు నాగిపోగు పెంచలయ్య, సురేంద్ర తదితరులు ఏఐటీయూసీ లోకి చేరిక.

రైల్వే కోడూరు (ప్రజాసీమ )

కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి ప్రాంతంలో కార్మిక నాయకుడిగా గుర్తింపు పొందిన నాగిపోగు పెంచలయ్య సురేంద్ర నాయకత్వంలో పలువురు ఏఐటీయూసీలో చేరిక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు గంగాధర్ అధ్యక్షత వహించగా పోకూరు మురళి నేతృత్వంలో వారిని ఏఐటీయూసీ లోకి స్వాగతం పలికారని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి దాసరి జయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు వారు గతంలో ఓ కేంద్ర కార్మిక సంఘంలో మండల కార్యదర్శిగా పనిచేశారని గత 20 సంవత్సరాల కాలంగా ఆ సంఘంలో పనిచేస్తూ అనేక కార్మిక సంఘాల నిర్మాణం అనేక కార్మిక సమస్యల పైన పోరాటం చేశారని అయితే ఈ మధ్యకాలంలో ఆ సంఘం కార్మికుల వద్దకు వెళ్లడం లేదని కార్మిక సమస్యలపై పనిచేయటం లేదని భావించి నేను ఆ సంఘానికి రాజీనామా చేశానని రైల్వే కోడూరు నియోజకవర్గంలో కార్మిక సమస్యల్ని పట్టించుకోవడంలో కార్మిక సమస్యలు పరిష్కరించుకోవడంలో చాలా కాలంగా ఏఐటియుసి విశేషమైన కృషి చేస్తుందని ఆ కృషికి నేను ఆకర్షితుడైనై ఈ సంఘంలో పనిచేయాలనుకుని ఏఐటీయూసీ నాయకత్వాన్ని కోరానని వారు సాదరంగా నన్ను స్వాగతం పలికాలని అందుకు ఏఐటియుసి నియోజకవర్గ మరియు జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఏ ఐ టి యు సి నాయకత్వం నాకు ఇచ్చే బాధ్యతల ప్రకారం నేను ఓబులవారిపల్లె మండలంలోని మరియు రైల్వే కోడూరు నియోజకవర్గంలో పనిచేయటానికి కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ



నాయకత్వంతో కలిసి పనిచేస్తానని నా నాయకత్వంలో ఉన్న కొన్ని సంఘాలను కూడా ఏఐటీయూసీకి అనుబంధంగా మారుస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఏఐటియుసి నాయకులు దినేష్ సరోజమ్మ రత్నమ్మ జయరాం నాగమ్మ. సుబ్బమ్మ రమణ, బత్తల హరి మణికంఠ సాయి రసూల్, విజయ కృష్ణ, నరసింహ,రామచంద్రయ్య, మనోజ్, బాలు బాషా నరసింహులు, సురేష్ బాబు, నాదర్ వల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డా. జ్యోతుల రాంబాబు**

పిఠాపురం, (ప్రజా సీమ ) :

స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డిఐఈఓ) శ్రీ డా. జ్యోతుల రాంబాబు గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన కళాశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తూ కళాశాలకు హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని ఆయన మొదటగా పరిశీలించారు. అనంతరం కళాశాల పరిసరాల పరిశుభ్రతను, తరగతి గదులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖి మాట్లాడి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు.అనంతరం శ్రీ డా. జ్యోతుల రాంబాబు విలేకరులతో మాట్లాడుతూ.. పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కళాశాలలో విద్యార్థుల నమోదు మరింత పెరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి.ఆర్.కె. రెడ్డి , కళాశాల అధ్యాపకులు, మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# వాల్మీకిపురం విష్ణు చైతన్యకి క్రియాశీలక బాధ్యతలు

**- శ్రీఅన్నమయ్య పీఠం జానపద కళల పరిరక్షణ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక**

మదనపల్లె (ప్రజా సీమ) :



శ్రీ అన్నమయ్య పీఠం జానపద కళల పరిరక్షణ పరిషత్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా వాల్మీకిపురానికి చెందిన విష్ణు చైతన్యను నియమించినట్లు పరిషత్ జాతీయ అధ్యక్షులు చెన్నం శ్రీరాములు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విష్ణు చైతన్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన జాతీయ అధ్యక్షులు చెన్నం శ్రీరాములుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,అన్నమయ్య జిల్లాలోని జానపద కళాకారుల సంక్షేమం,అభివృద్ధి,వారి కళలకు తగిన గుర్తింపు తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.జానపద కళలు మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలని,వాటి పరిరక్షణతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని ఆయన తెలిపారు.

# ఇంటింటికీ తెలుగుదేశం ఓ బృహత్తర కార్యక్రమం

**- నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ లతీఫ్**

మదనపల్లె (ప్రజా సీమ)

తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో గురువారం పట్టణంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకు ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై మాట్లాడడం జరుగుతోందన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు,వారి సలహాలు,సూచనలు స్వీకరించి,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.జులై 27 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమం,అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సైషా వలి,నాగమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# స్వదేశానికి వచ్చిన రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి

**శుభాకాంక్షలు తెలిపిన తన్నీరు నాగేశ్వరరావు**

వత్సవాయి జూలై 30 ప్రజా సీమ ప్రతినిధి:

వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి కాటేపల్లి రవి ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పెనుగంచిప్రోలు పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు గారు శాలువా కప్పి కాటేపల్లి రవి గారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి రాష్ట్ర స్థాయిలో కాటేపల్లి రవి మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కాటేపల్లి రవి శుభాకాంక్షలు తెలిపారు.



# కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచిన స్వర్ణ

**- ప్రత్యేకంగా అభినందించిన అబూబక్కర్ సిద్దిక్**

మదనపల్లె (ప్రజా సీమ)

మదనపల్లె పట్టణం ముఖ్య కేంద్రంగా హెల్పింగ్ మైండ్స్ బృందం పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం విధితమే.ఈ నేపథ్యంలో గురువారం తంబళ్లపల్లికు చెందిన స్వర్ణ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం తన కేశాలను దానం చేసి గొప్ప మనసుని చాటుకున్నారు.కేశాలు దానం చేసిన స్వర్ణకు ప్రశంసా పత్రంతోపాటు పూలమొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందనలు తెలిపింది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుల మోములో చిరునవ్వు చిందించడానికి హెల్పింగ్ మైండ్స్ రెండేళ్ల క్రితం కేశాల దానం మొదలుపెట్టడం జరిగిందని,ఇప్పటికి 5 మందికి ఉచితంగా విగ్గులు అందించామని,క్యాన్సర్ బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపేలా భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేయడానికి తన సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు.



# రామాయణ ట్రైలర్ విడుదల

## అద్భుత దృశ్య కావ్యంగా మలచిన నితీశ్ తివారి




ఎన్నిసార్లు విన్నా.. ఎంతమంది చెప్పినా.. ఎన్ని యుగాలు మారినా అజరామరం రామ చరితం.. 'రామాయణం' నిత్యనూతనం. ఇప్పటికే ఎన్నోసార్లు దృశ్యరూపం దాల్చిన ఈ మహాకావ్యం ఇప్పుడు మరోసారి నేటితరం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. దర్శకుడు నితీశ్ తివారీ మలిచిన 'రామాయణ' ట్రైలర్ బ్రహ్మ ముహూర్తంలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అత్యున్నత నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, అబ్బురపరిచేలా ఉన్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సీతారాముల కల్యాణం, వనవాసం, రామరావణుడి యుద్ధం.. ఇలా ప్రతి ఫ్రేమ్ ఆ అద్భుత గాథను కళ్లకు కడుతోంది. దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అంటూ యశ్ పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. యశ్ స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారీ తన గాంభీర్యం ప్రేక్షకులను మైమరిపించింది. 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ ఆ శ్రీమహావిష్ణువు అవతారమెత్తుతాడు' అంటూ రాముడి పాత్రను తీర్చిదిద్దిన విధానం ఆకట్టుకుంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ కపూర్ ఆకట్టుకున్నారు. మొత్తం నాలుగు నిమిషాల ఈ ట్రైలర్ సినీ ప్రేక్షకులను త్రేతాయుగానికి తీసుకెళ్లింది. ట్రైలర్‌లో ఎక్కువ చర్చిస్తున్న పాత్రల్లో ఒకటి సీతాదేవి. సాధారణంగా మృదుస్వభావిగా చూపించే సీతమ్మను ఇందులో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించారు. లక్ష్మణ రేఖ సందర్భంలో కూడా ఆమె చేతిలో ఖడ్గం కనిపించడంతో ఇందులో ఆమె పాత్రను కొత్తగా చూపించనున్నట్లు అర్థమవుతోంది. పుష్పక విమానం రామాయణంలో ఎంతో కీలకం. గతంలో వచ్చిన చిత్రాల్లో ఇది సాధారణంగా కనిపించినా.. ఈ సినిమాలో మాత్రం భారీ తామరపువ్వు ఆకారంలో ప్రత్యేక డిజైన్‌తో చూపించారు. ఇక, లంకను జయించిన తర్వాత మూడు లోకాలపై ఆధిపత్యం సాధించాలని రావణుడు సంకల్పిస్తాడు. ఈ క్రమంలో దేవేంద్రుడితో యుద్ధానికి సంబంధించిన సన్నివేశాల్లో ఐరావతాన్ని అద్భుతమైన విజువల్‌తో ఆవిష్కరించారు. సీతను అపహరించే సమయంలో రావణుడిని అడ్డుకునే జటాయువు పాత్రకు ట్రైలర్‌లో మంచి ప్రాధాన్యం దక్కింది. భారీ గరుత్మంతుడిలా, శక్తిమంతమైన రూపంలో జటాయువును చూపించడం విశేషం. శూర్పణఖ భర్త విద్యుజ్జిహ్వ పాత్రలో వివేక్ ఒబెరాయ్ కనిపించారు. రావణుడికి ఆయనకు మధ్య జరిగే ఘర్షణ చూస్తుంటే.. ఇప్పటివరకూ రామాయణంలో తెరపైకి రాని పాత్రలకు కూడా సముచిత స్థానం కల్పించినట్లు తెలుస్తోంది. రాముడి వనవాసానికి కారణమైన మంథర పాత్రను శీబా చద్దా పోషించారు. కైకేయిగా లారా దత్త ప్రత్యేకంగా కన్పించారు. శివధనుస్సు విరిచిన అనంతరం పరశురాముడు రాముడిని కలిసే ఘట్టం కూడా ట్రైలర్‌లో ఉంది. తన ధర్మ బాధ్యతలను రాముడికి అప్పగించి తపస్సు కోసం వెళ్లే పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కన్పించడం ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసింది. రాముడిని తిరిగి అయోధ్యకు తీసుకురావడానికి చిత్రకూటానికి వెళ్తాడు భరతుడు. రాముడు నిరాకరించడంతో ఆయన పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యాన్ని పాలించిన సోదరుడిగా ఆదినాథ్ కొఠారే ఆకట్టుకున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవీ దూబే కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖ పాత్రలో కనిపించి ఔరా అనిపించారు. రాముడిని ఆకర్షించేందుకు ప్రయత్నించడం, లక్ష్మణుడు ఆమె ముక్కు కోసే సన్నివేశాలు ప్రత్యేకంగా నిలిచాయి. 'ప్రతీకారం తీర్చుకుంటాను శూర్పణఖ.. రాముడికి జరిగే అవమానం ఘోరంగా ఉంటుంది' అంటూ యశ్ చెప్పే డైలాగ్‌తో రామ-రావణ యుద్ధం ఎంత భీకరంగా ఉంటుందో ట్రైలర్‌లో హింట్ ఇచ్చారు దర్శకుడు. ఇక ట్రైలర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన మరో విషయం.. నేపథ్య సంగీతం.. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్‌తో పాటు ఏ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా వినిపించిన సంగీతం.. ప్రతి సన్నివేశానికి వీక్షకులు లీనమయ్యేలా ఉంది. 'రామాయణ' ట్రైలర్ కేవలం ఓ సినిమా ప్రమోషన్‌లా కాకుండా భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ స్థాయిలో ఆవిష్కరించే మహత్తర సినీ ప్రయాణానికి నాందిగా నిలిచింది. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి రూ.4000 కోట్ల బ్జడెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది.



# విశ్వంభరతో పోటీ పడనున్న జైలర్-2

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ఆగష్టు 22న రానున్న మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. యూవీ క్రియేషన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందాల తార త్రిష నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన బాణీలు, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. కాగా, ఈ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్‌ను దసరా పండుగకు టా÷-గ్గ్÷ట్ చేస్తూ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగష్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రబృందం ప్రకటించబోతున్నట్లు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్ 2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

------



# మరో లవ్ గ్రాక్ మూవీ శ్రీనివాస మంగాపురం

### ఆకట్టుకున్న జయకృష్ణ, రాషా తండానీ నటన




ఘట్టమనేని కుటుంబం నుంచి యువ హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కూతురు రాషా తడాని జంటగా నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్‌ఎక్స్ 100', మంగళవారం వంటి సంచలన చిత్రాలయాక్షయాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నాడు. రాషా తడాని కూడా తన అందం, అభినయంతో తొలి ట్‌గా నిలిచింది. మోహన్ బాబు తన సీనియారిటీతో, పవర్ ఫుల్ ఇంటెన్సిటీతో పాత్రకు పూర్తి వన్యాయం చేశారు. కిక్ శ్యామ్, అజయ్ తమ విలనిజంతో సినిమాను నిలబెట్టగా.. బ్రహ్మాజీ, నరేష్‌ల కామెడీ అక్కడక్కడా నవ్విస్తుంది. దర్శకుడు అజయ్ భూపతి ఎంచుకున్న లవ్ అండ్ ఫ్యాక్షన్ బ్యాక్‌డ్రాప్ బాగుంది. సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ కుమార్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా స్థాయిని పెంచాయి. ముఖ్యంగా స్క్రీన్ పై పాటలు మరింత రిచ్‌గా కనిపిస్తాయి.

# లెనిన్ సరికొత్త రికార్డులు వందకోట్ల క్లబ్బులో అఖిల్ లెనిన్ చేరిక

టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డుల కెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముఖ్యంగా సినిమాలో అఖిల్ కొత్త మేకోవర్, పవర్ ప్యాక్డ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు, హై-ఓల్టేజ్ ఎమోషనల్ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేశాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాయి. నిర్మాత నాగవంశీ, నాగార్జున అనుసరించిన పబ్లిసిటీ వ్యూహాలు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక తమ అభిమాన హీరో అఖిల్ ఖాతాలో తొలి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ పడటంతో అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్య 47 దీపావళి బరికోసం సిద్ధం

తమిళ స్టార్ హీరో సూర్యకు ఇప్పటికే వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా జితు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సూర్య47' షూటింగ్‌ను పూర్తి చేశారు. చిత్రబృందం విడుదల చేసిన బీహైండ్ ది సీన్స్ వీడియోతో షూటింగ్ ముగిసిన విషయాన్ని అధికారికంగా వెల్లడించగా, ఇప్పుడు ఈ సినిమా విడుదల తేదీపై ఆసక్తికర చర్చ మొదలైంది. అందుతున్న సమాచారం ప్రకారం, 'సూర్య47'ను ఈ దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ వార్త నిజమైతే సూర్యకు ఇది వరుసగా మూడో థియేట్రికల్ విడుదలగా నిలవనుంది. ఇప్పటికే 'కరుప్పు'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన, ఆగస్టు 14న వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమా విడుదలైన కొద్ది నెలలకే 'సూర్య47' కూడా థియేటర్లలోకి వస్తే, ఒకే ఏడాదిలో వరుసగా మూడు సినిమాలతో అభిమానులను అలరించిన హీరోగా సూర్య నిలుస్తారు. అయితే దీపావళి బరిలో వెట్రిమారన్ దర్శకత్వంలో సిలంబరసన్ టి.ఆర్ నటిస్తున్న 'అరసన్' కూడా విడుదలకు సిద్ధమవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: